manisakshitelugudaily@gmail.com

మణి సాక్షి

MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు | సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

83414 67971

సంపుటి : 03 , సంచిక : 04 మంగళవారం 04 - 08 - 2026 , పేజీలు : 4, వెల : రూ 2, పబ్లిషర్స్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

Published from : Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur ,Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem,



రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం కొత్త టెక్నాలజీ..

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త సాంకేతికతకు శ్రీకారం చుట్టింది. వాహనాలు ఒకదానితో ఒకటి మాట్లాడుకునే వీ2వీ (ఎ2ఎ), సీ-వీ2ఎక్స్ (జ-ఎ2శ) వ్యవస్థల అమలుకు ముసాయిదా విడుదల చేసింది.

ఢిల్లీ: దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాల మధ్య నేరుగా సమాచార మార్పిడి జరిగే వీ2వీ (ఎ2ఎ – ఎవష్ట్రఅఎశ్రీవ్ శీ ఎవష్ట్రఅఎశ్రీవ) సాంకేతికతను అమలు చేసేందుకు కేంద్ర రహదారి రవాణా శాఖ (వీశీ=ఎన) కొత్త ముసాయిదాను విడుదల చేసింది.

ఈ సాంకేతికత ద్వారా వాహనాలు ఒకదానితో ఒకటి సమాచారం పంచుకుంటాయి. రోడ్డుపై ఎదురుగా ప్రమాదం, అకస్మాత్తుగా బ్రేక్ వేయడం, వాహనం వేగం తగ్గడం వంటి పరిస్థితులపై ముందుగానే హెచ్చరికలు అందుతాయి. దీంతో డ్రైవర్లు అప్రమత్తమై ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుంది.కంటే మరింత ఆధునిక సాంకేతికతప్రస్తుతం కొన్ని వాహనాల్లో ఉన్న అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (ూఅజూూ) కెమెరాలు, సెన్సార్ల ఆధారంగా పనిచేస్తుంది. అయితే కొత్తగా తీసుకురానున్న సీ-వీ2ఎక్స్ (జ-ఎ2శ – జవశ్రీశ్రీబశ్రీఖతీ ఎవష్ట్రఅఎశ్రీవ-ీశీ-జుజవతీవ్ష్ట్రఅఅస్త్ర) సాంకేతికత వాహనాలు, రోడ్డు మౌలిక సదుపాయాలు, ఇతర వాహనాలతో నేరుగా కమ్యూనికేట్ చేసేలా రూపొందించనుంది. దీంతో డ్రైవర్‌కు

ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి



2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి):ూఖూజ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ూఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ూఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత



విద్యార్థులపై కేసులు ఉండవు.. హామీపై కట్టుబడి ఉన్నాం: సుప్రీంకోర్టుకు కేంద్రం వివరణ

విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్‌ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు

ఇంటర్నెట్ డెస్క్: విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ (ఖీ×=)ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది (ూబజూతీవఎవ జశీబతీ శీఅ ూబఎవత్ ్రతీశీవర్). విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వం కోర్టుకు



నిజామాబాద్ ఆరోగ్య సేవలపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష.. కీలక ఆదేశాలు

నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.

నిజామాబాద్, ఆగస్టు 3: జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు.

జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన,

జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పొన్నం ప్రభాకర్



పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో అది అత్యంత బాధాకరం: కేటీఆర్



సుదర్శన్ రెడ్డి ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడేవారన్న కేటీఆర్
విద్యాశాఖలోని బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని వెల్లడి
అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని మండిపాటు
దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై తెలంగాణ

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
04 మంగళవారం, సెప్టెంబర్ -2026

రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్రం కొత్త టెక్నాలజీ..

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త సాంకేతికతకు శ్రీకారం చుట్టింది. వాహనాలు ఒకదానితో ఒకటి మాట్లాడుకునే వీ2వీ (ఎ2ఎ), సీ-వీ2ఎక్స్ (జ-ఎ2శ) వ్యవస్థల అమలుకు ముసాయిదా విడుదల చేసింది.ఢిల్లీ: దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాల మధ్య నేరుగా సమాచార మార్పిడి జరిగే వీ2వీ (ఎ2ఎ - ఎవష్ట్రఅఎశ్రీవ్ శీ ఎవష్ట్రఅఎశ్రీవ) సాంకేతికతను అమలు చేసేందుకు కేంద్ర రహదారి రవాణా శాఖ (వీశీ=ఎ) కొత్త ముసాయిదాను విడుదల చేసింది.

ఈ సాంకేతికత ద్వారా వాహనాలు ఒకదానితో ఒకటి సమాచారం పంచుకుంటాయి. రోడ్డుపై ఎదురుగా ప్రమాదం, అకస్మాత్తుగా బ్రేక్ వేయడం, వాహనం వేగం తగ్గడం వంటి పరిస్థితులపై ముందుగానే హెచ్చరికలు అందుతాయి. దీంతో డ్రైవర్లు అప్రమత్తమై ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుంది.కంటే మరింత ఆధునిక సాంకేతికతప్రస్తుతం కొన్ని వాహనాల్లో ఉన్న అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (ూణూూ) కెమెరాలు, సెన్సార్ల ఆధారంగా పనిచేస్తుంది. అయితే కొత్తగా తీసుకురానున్న సీ-వీ2ఎక్స్ (జ-ఎ2శ - జవశ్రీశ్రీబశ్రీఖతీ ఎవష్ట్రఅఎశ్రీవ్-శీ-జుజవతీవ్ష్ట్రఅఅస్త్ర) సాంకేతికత వాహనాలు, రోడ్డు మౌలిక సదుపాయాలు, ఇతర వాహనాలతో నేరుగా కమ్యూనికేట్ చేసేలా రూపొందించనుంది. దీంతో డ్రైవర్‌కు కనిపించని ప్రమాదాలను కూడా ముందుగానే గుర్తించి హెచ్చరికలు అందించే అవకాశం ఉంటుంది. లైసెన్స్ రహిత ఫ్రీక్వెన్సీ కేటాయింపఈ సాంకేతికత కోసం 5.875 +ఎఓ నుంచి 5.925 +ఎఓ వరకు ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌ను లైసెన్స్ రహితంగా కేటాయించాలని కేంద్రం ప్రతిపాదించింది. దీనివల్ల వాహనాల మధ్య వేగవంతమైన సమాచార మార్పిడి సాధ్యమవుతుంది. ఈ కొత్త వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం 2027 అక్టోబర్ నుంచి దశలవారీగా అమల్లోకి తీసుకురానుంది.

విద్యార్థులపై కేసులు ఉండవు.. హామీపై కట్టుబడి ఉన్నాం: సుప్రీంకోర్టుకు కేంద్రం వివరణ

ఇంటర్నెట్ డెస్క్: విద్యార్థుల ఆందోళనల సందర్భంగా నమోదైన ఎఫ్ఐఆర్ (ఖీ×=)ల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విద్యార్థులపై నమోదైన కేసులను ముందుకు తీసుకెళ్లబోమన్న తమ హామీకి కట్టుబడి ఉన్నామని ధర్మాసనానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ హామీని అత్యంత బాధ్యతగా అమలు చేయాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది (ూబజూతీవఎవ జశీబతీ శీఅ ూబఎవత్ ూతీశీవర్).విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వం కోర్టుకు ఇచ్చిన హామీ కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలోనూ కనిపించాలని పేర్కొంది. గతంలో ఇచ్చిన హామీలకు విరుద్ధంగా విద్యార్థులపై అనవసరమైన చట్టపరమైన చర్యలు కొనసాగించకూడదని సూచించింది. విద్యార్థులపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఇప్పటికే సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది (ణవశ్రీష్ట్రఅ జజ్రీ ూతీశీవర్).ఇప్పటికే నమోదైన ఎఫ్ఐఆర్‌ల దర్యాప్తు అంశంపై వివాదం కొనసాగుతుండటంతో, ప్రభుత్వం తన హామీని ఎలా అమలు చేస్తుందనే అంశంపై కోర్టు దృష్టి సారించింది (ూబఎవత్ ూస్త్రఱ్ఖ్అశీఅ, ూవస్త్రుశ్రీ ూష్ఱశీఅ). ఇక విద్యార్థుల ఆందోళనలకు నాయకత్వం వహిస్తున్న సీజేపీ మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అన్ని ఎఫ్ఐఆర్‌లను పూర్తిగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తోంది. హామీలు అమలు కాకపోతే దేశవ్యాప్తంగా మళ్లీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించింది.

జోగినులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: పొన్నం ప్రభాకర్

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జోగినుల కోసం కీలక ప్రకటనలు చేశారు. జోగినులకు ప్రత్యేక గుర్తింపునిస్తూ ఐడెంటిటీ కార్డులు (గుర్తింపు కార్డులు) జారీ చేయడంతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

తెలంగాణ ప్రజలందరికీ ఇది అత్యంత శుభదినమని, అమ్మవారి దివ్య ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, విశిష్ట సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతరను ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కాస్త ఒత్తిడి పెరిగినప్పటికీ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో సేవలందించారని కొనియాడారు.

జోగినులకు సమాజంలో తగిన గుర్తింపు కల్పించే దిశగా ప్రభుత్వం సానుకూలంగా అడుగులు వేస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినులను మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యులుగా నియమించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో దేవాదాయ, హోం, మున్సిపల్ శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లను మరింత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. జోగినులకు అధికారిక గుర్తింపు కల్పించడంపై సంబంధిత శాఖ మంత్రితో చర్చించి త్వరలోనే తుది నిర్ణయం ప్రకటిస్తామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి

డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.ఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ూఖూజ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో..ూఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు.ూఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ూఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్స్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే +-8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు

ఆ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరం: కిషన్‌రెడ్డి

ూఖూజ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.
ఢిల్లీ, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): ూఖూజ-2 డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో..ూఖూజ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు.ూఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు.తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఇవాళ (3 ఆగస్టు, 2026) వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ూఖూజ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్స్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు.దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే +-8 (మంచి క్వాలిటీ) బొగ్గు కారణంగా.. మొత్తం రూ.43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ.48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి విషయంలో అది అత్యంత బాధాకరం: కేటీఆర్

దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడి తెచ్చిందన్న ఆరోపణలు నిజమేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సుదర్శన్ రెడ్డి విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నేతలను ఏ ఒక్కరినీ వదలకుండా వేధింపులకు, టార్చర్‌కు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.పెద్ది సుదర్శన్ రెడ్డి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడేవారని, ప్రభుత్వంలోని అక్రమాలను నిరంతరం బయటపెట్టేవారని కేటీఆర్ గుర్తుచేశారు. సివిల్ సప్లైస్ స్కామ్‌తో పాటు విద్యాశాఖలోని బంకర్ బెడ్స్ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టారని చెప్పారు. ఆ ఆధారాలను ఈడీ కార్యాలయానికి అందజేయడమే కాకుండా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారని తెలిపారు. అయితే, సుదర్శన్ రెడ్డి మరణించిన మరునాడే సుప్రీంకోర్టు నుంచి నోటీసులు జారీ అవుతూ గైడెన్స్ రావడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని వ్యక్తులు ఆయన విమర్శలను తట్టుకోలేక, అక్రమ కేసులు పెట్టి తీవ్రంగా వేధించారని ఆరోపించారు.

బీసీ రిజర్వేషన్లను ప్రధాని మోదీ నిలిపివేసారని సీఎం రేవంత్ రెడ్డి బుకాయిస్తున్నారని, ఆయన చేసిన తీర్మానం కేవలం ఒక చిత్తు కాగితమని కొట్టిపారేశారు. సోనియా గాంధీ తెచ్చిన విద్యా హక్కు చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారా అని ప్రశ్నించారు. గురుకులాల్లో 150 మంది విద్యార్థులు చనిపోవడం, 7 వేల ఐటీ ఉద్యోగాలు పోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు.గోదావరిలో నీళ్లు సముద్రం పాలు అవుతున్నా రైతాంగానికి నీళ్లందించకుండా ఎండబెడుతున్నారని మండిపడ్డారు. పంపింగ్ ద్వారా నీళ్లు మిడ్ మానేరుకు ఎలా వస్తున్నాయో తెలియని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హెలికాప్టర్లలో వెళ్లి పోజులు కొడుతున్నారని ఎద్దేవా చేశారు. మెట్రో ప్రాజెక్టును ప్రభుత్వం టేకోవర్ చేయడం వెనుక రూ.200 కోట్లు కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు వేసిన స్కెచ్ ఉందని కేటీఆర్ సంచలన ఆరోపణ చేశారు. బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసే కుట్రలు సాగుతున్నాయని అన్నారు.

జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎస్పీ శుభాకాంక్షలు.....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 04:

జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ట్రెజరర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సభ్యులను ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అనేది కేవలం ఒక సంఘం మాత్రమే కాకుండా, పోలీసు అధికారుల సంక్షేమం, పరస్పర సహకారం, వృత్తిపరమైన అభివృద్ధి, సేవా నిబద్ధతను మరింత బలోపేతం చేసే వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. పోలీస్ సిబ్బంది, అధికారులు ఎదుర్కొనే సమస్యలను బాధ్యతాయుతంగా గుర్తించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.జిల్లా పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లే విధంగా అసోసియేషన్ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు.

ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తామని, పోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తామని తెలిపారు.

జిల్లా పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం:

అధ్యక్షుడు: జీవన్ రాజ్ (కానిస్టేబుల్)

ఉపాధ్యక్షులు: ఆరిఫ్ అలీ ఖాన్ (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్), శ్రీకాంత్(ఎస్.ఐ.)

కార్యదర్శి: కిరణ్ కుమార్ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్)

జాయింట్ సెక్రటరీ: కేశవేని సత్యనారాయణ (కానిస్టేబుల్)

ఆర్గనైజింగ్ సెక్రటరీ: పి. మల్లేశం (కానిస్టేబుల్)

(ట్రెజరర్): మాటి రమేష్ (కానిస్టేబుల్)

యూనిట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు:

అనుగుల మహేష్ (కానిస్టేబుల్)

ఎ. రాజేశ్వర్ (కానిస్టేబుల్)

కొలగాని జలపతి (కానిస్టేబుల్)

డి. సౌందర్య (హెడ్ కానిస్టేబుల్)

కొలుగాని మల్లేశం (కానిస్టేబుల్)

గోశెట్టి విద్యానాథ్ (కానిస్టేబుల్)

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చేతన్ నితిన్ , పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు జీవన్, ఉపాధ్యక్షులు ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీకాంత్, కార్యదర్శి కిరణ్ కుమార్ కార్యవర్గ సభ్యులు, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.







క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం...

నారాయణపేట జిల్లా (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 4:



ప్రజా ,కార్మిక ,రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న దేశవ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో కూడా విజయవంతం చేద్దామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు సిఐటియు జిల్లా అధ్యక్షులు సి ఆర్ గోవింద్ రాజ్ సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం రోజు మాగనూరు మండల కేంద్రంలో భగత్ సింగ్ చౌరస్తాలో కరపత్రం రిలీజ్ చేశారు. మాగనూరు మండల కేంద్రంలో వారు ప్రసంగించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారు మన ప్రధాని మోడీ అని అన్నారు.అందుకే నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడుదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు .కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం రూపొందింది దీని ప్రకారం వ్యవసాయ కార్మికులకు సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలి అయితే ఈ చట్టాన్ని వి బి జి రాంజీ గా మార్పు చేయడమే కాక రాష్ట్రాల వాటా 40 శాతం నిధులు భరించాలని నిర్ణయించడం. ఈ పథకమును నేరుగా అర్చన తప్ప మరోటి కాదని మండిపడ్డారు అంతోదయ కార్డు ద్వారా నిరుపేదలకు అందిస్తున్న బియ్యం కోట తగ్గించడం దారణమన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని, కార్మికులను యజమాని ముందు బానిసలా నిలబెట్టే కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశభక్తి ముసుగులో దేశాన్ని మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు ధార దత్తం చేస్తుందని, స్వదేశీ ముసుగులో విదేశీ అమెరికన్ బ్రిటన్ యూనియన్ న్యూజిలాండ్, లాంటి దేశాలతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అశోక్, సిఐటియు నాయకులు ఎస్. ఆంజనేయులు, నరసింహ అశోక్ తదితరులు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం....

నారాయణపేట జిల్లా (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి ఆగస్టు 4

: మాగనూరు మండలంలో లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది



వన మహోత్సవం లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద....

వరంగల్, (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి:- రాజేంద్రప్రసాద్, ఆగస్టు 4,



జిల్లాలో వన మహోత్సవం--2026 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి, శాఖలకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా మొక్కలు నాటి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ) నిఖిలతో కలిసి సోమవారం జిల్లా స్థాయి మానిటరింగ్ అండ్ కోఆర్డినేషన్ కమిటీ (డీఎల్ఎంసీసీ) సమావేశానినిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా మొక్కల నాటకం, లక్ష్యాల సాధన, జియో ట్యాగింగ్ పురోగతి, మొక్కల సంరక్షణ చర్యలపై సమగ్రంగా సమీక్షించారు.జిల్లాకు ఈ ఏడాది 25,51,248 మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటివరకు 7,27,612 మొక్కలు నాటడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.టార్గెట్ పూర్తి చేయని అధికారులను అందుకు గల కారణాలను తెలుసుకుని నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.నాటిన ప్రతి మొక్క మనుగడను నిర్ధారించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.మొక్కల జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి మొక్కను తప్పనిసరిగా నమోదు చేయాలని, వాటి సంరక్షణపై సంబంధిత శాఖలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని శాఖలన్నీ రోజువారీ కార్యాచరణ ప్రణాళికతో సమన్వయంగా పనిచేయాలని, మిగిలిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జడ్పీ సీఈవో రాంరెడ్డి,డిఆర్డిఓ నాగపద్మజా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మృతి అత్యంత విషాదకరం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశాలు

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందిలి

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ డజగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

జగిత్యాల, (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు-4:

ఉంటున్న ఇద్దరు విద్యార్థులు ప్రమాదవశాత్తు కుంటలో పడి మృతి చెందడం అత్యంత విషాదకరమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు.సోమవారం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మృత విద్యార్థుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఘటనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, మల్యాలలోని ఎంపీపీఎస్ ఒడ్డెర కాలనీ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విరామ సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా పాఠశాల ఆవరణ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు.కొంతసేపటి తర్వాత వారు పాఠశాలకు తిరిగి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు గాలింపు చర్యలు చేపట్టారని చెప్పారు.గాలింపు సందర్భంగా పాఠశాల, హాస్టల్‌కు సమీపంలోని కొత్తకుంట వద్ద విద్యార్థుల దుస్తులు కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించామని తెలిపారు.అనంతరం పోలీసు శాఖ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లతో కలిసి కుంటలో గాలింపు చేపట్టగా, దురదృష్టవశాత్తు ఇద్దరు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించి మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్, సంఘటనకు దారితీసిన పరిస్థితులను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. విచారణలో ఎవరి నిర్లక్ష్యం ఉన్నా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ ఘటన అత్యంత బాధాకరమని పేర్కొన్న ఆయన, విచారణలో విధుల్లో నిర్లక్ష్యం తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజకుమార్, డి ఈ ఓ రాము, ఇతర అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణిత గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేయాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి....

హన్మకొండ: (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి:- రాజేంద్రప్రసాద్, ఆగస్టు 4:



ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై సోమవారం జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఇంచార్జి కలెక్టర్ రవి హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు.ఫోటో మిస్ మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు.18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశాల ఫోటోగ్రాఫ్, సంతకాలు, ఇతర వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు.ఎండింగ్ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియ 98.38 శాతం పూర్తయిందని తెలిపారు. ఏఎస్డీ (ఆబ్సెంట్ , షిఫ్టెడ్ , డెడ్) జాబితాల ప్రతులను బీఎల్‌వోలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేసినట్లు తెలిపారు. హనుమకొండ పట్టణంలో ఇతర ప్రాంతాలకు చెందిన ఓటర్లు అధికంగా ఉండటంతో, ఓటరు జాబితాల ఖచ్చితత్వం కోసం ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఈఆర్‌వో) వెంకటేష్, హనుమకొండ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్‌వో) రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మణి సాక్షి MANISAKSHI నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు తెలుగు దినపత్రిక

మణి సాక్షి
MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

ఆరోరా జూనియర్ కళాశాలలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు....

మెట్ పల్లి(మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 04:

పట్టణ కేంద్రంలోని స్థానిక ఆరోరా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కళాశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొనగా, అందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేయడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా నిలిచింది.



దూరదృష్టి కలిగిన నాయకుడు కేసీఆర్ వల్లే వరద కాలువలోకి జలాలు

- ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ..



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) దూరదృష్టితో నిర్మించిన కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ఫలితంగానే నేడు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్ ద్వారా వరద కాలువలోకి గోదావరి జలాలు చేరుతున్నాయని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.గత రెండు రోజులుగా ఎల్లంపల్లి నుంచి రాజేశ్వరరావుపేట పంప్‌హౌస్ ద్వారా సుమారు అర టీఎంసీ నీటిని వరద కాలువలోకి విడుదల చేసినట్లు పేర్కొన్నారు.ఈ నీటితో ఇప్పటివరకు బీడుగా ఉన్న వేలాది ఎకరాల భూములు సాగుకు అనుకూలంగా మారి సస్యశ్యామలంగా మారనున్నాయని అన్నారు.

తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీరు అందించాలనే మహత్తర లక్ష్యంతో కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతుండగా, వాటిని సద్వినియోగం చేసేందుకు ప్రపంచంలోనే అతిపెద్ద బహుళ దశల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి తెలంగాణ వ్యవసాయ రంగానికి కొత్త దిశ చూపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

నేడు వరద కాలువలోకి నీరు చేరడం ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టు ఎంత దూరదృష్టితో నిర్మించబడిందో మరోసారి స్పష్టమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలోని చెరువులు, రిజర్వాయర్లు, కాలువలు నీటితో కళకళలాడుతూ రైతులు రెండు, మూడు పంటలు పండించుకునే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ప్రాంతాలతో పాటు వరద కాలువ ఆయకట్టు పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని, భూగర్భ జలాలు పెరిగి రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే అన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపాయని, కాళేశ్వరం వంటి మహత్తర ప్రాజెక్టుల ఫలితాలు రానున్న తరాలకు కూడా ఉపయోగపడతాయని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.

డ్రైనేజీ సమస్యపై తక్షణమే స్పందించిన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ :04:

మెట్‌పల్లి బస్‌స్టాండ్ ఔట్‌గేట్ సమీపంలో డ్రైనేజీ మూసుకుపోవడంతో మురుగు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించిన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వెంటనే స్పందించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి, డ్రైనేజీ శుభ్రపరిచే పనులను తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, మురుగు నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ నునుగొండ నరేష్, కాంగ్రెస్ నాయకులు మైలారపు రాంబాబు మున్సిపల్ డీ ఈ నాగేశ్వర్ రావు,అధికారులు, డిపో మేనేజర్ పాల్గొన్నారు.



మారుమూల గ్రామం నుంచి జిల్లా స్థాయికి...

జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా అంగరి జీవన్ రాజ్ ఎన్నిక....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ ఆగస్ట్ 04 :



వెల్లుల్ల గ్రామంలో ఆనందోత్సాహాలుమెట్ పల్లి:జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా అంగరి జీవన్ రాజ్ ఎన్నిక కావడంతో ఆయన స్వగ్రామమైన వెల్లుల్ల గ్రామంలో సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామస్థులు, అభిమానులు, స్నేహితులు ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మారుమూల గ్రామానికి చెందిన సాధారణ కుటుంబం నుంచి తన కృషి, క్రమశిక్షణ, సేవాభావంతో ఎదుగుతూ జిల్లా స్థాయి బాధ్యతలను చేపట్టడం యువతకు స్ఫూర్తిదాయకమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పోలీసు శాఖలో సహచరుల విశ్వాసాన్ని పొందిన అంగరి జీవన్ రాజ్ జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన నాయకత్వానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామస్థులు, వెల్లుల్ల గ్రామం పేరు జిల్లా వ్యాప్తంగా గర్వంగా వినిపించేలా చేసిన జీవన్ రాజ్ మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని ఆకాంక్షించారు.జిల్లా పోలీసుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన అంగరి జీవన్ రాజ్‌కు వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు, పోలీసు శాఖ సహచరులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

కోరుట్ల గడి బురుజు ఐఎల్టీ రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు

కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ హెచ్చరిక
ప్రజావాణి లో కలెక్టర్ కు ఎమ్మెల్యే వినతిపత్రం అందజేత...

కోరుట్ల ఆర్ సి ఇంచార్జ్ (మణి సాక్షి) న్యూస్ ఆగస్టు 04:

జగిత్యాల జిల్లా కోరుట్ల గడి బురుజు భూమిపై విధించిన ఐఎల్టీ ని వెంటనే రద్దు చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు దారిశెట్టి రాజేష్ తదితరులతో కలిసి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కలెక్టర్ సత్యప్రసాద్ కు కోరుట్ల గడి బురుజు స్థలంపై వినతిపత్రం అందజేశారు.అనంతరం జగిత్యాలలో కలెక్టరేట్ వద్ద ఎమ్మెల్యే సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ఐఎల్టీ రద్దు చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజల తరపున ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.గడి బురుజు సుమారు 1100 సంవత్సరాల చారిత్రక వారసత్వం కలిగిన ప్రదేశమని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ భూమిపై కన్ను పడిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఇప్పటివరకు ఎవరూ ఆక్రమించడానికి ప్రయత్నించని ఈ స్థలంపై ఇప్పుడు ఆక్రమణ ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.ఇక మేము మౌనంగా ఉండబోము. గడి బురుజు భూమిని కాపాడుకునేందుకు ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తేల్చి చెప్పారు.



నంది మేడారం పంప్ హౌస్ వద్ద సీఎం,మంత్రుల చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం...

- బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు ఖండించిన కాంగ్రెస్....

వెల్గటూర్, (మణి సాక్షి,) న్యూస్ విలేఖరి,ఆగస్ట్ 04:

బిఆర్ఎస్ నాయకులు ఎల్లంపల్లి ప్రాజెక్టు,ధర్మపురి నియోజక వర్గ అభివృద్ధిపై చేస్తున్న అసత్య ప్రచా రాన్ని నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నంది మేడారం పంప్ హౌస్ వద్ద సీఎం,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారన్ని ఖండించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకువెళ్తుందని ,నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో బిఆర్ ఎస్ నాయకులు అసత్యఆరోపణలు దుష్ప్రచారాలు చేస్తున్నారని మండి పడ్డారు.నంది పంప్ హౌస్ ద్వారా చెరువును నింపుతున్న నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచే సరఫరా అవుతోందని,ఈ వాస్తవాలను విస్మరించి, ఎల్లంపల్లి నీటిని కాలేశ్వరం నీరుగా చెబుతూ బిఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాలేశ్వరం పేరుతో అసత్య ప్రచారాలు చేయడం ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని కాలేశ్వరం నీరుగా ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి తమ వ్యాఖ్యలపైఆత్మపరిశీలన చేసుకోవాలని అదివారి విజ్ఞతకే వది లేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలకు వాస్తవాలు తెలుసునని, అభివృద్ధి కార్యక్రమాలే కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాజకీయప్రయోజనాలకోసంతప్పుడుప్రచారం చేయడం మానుకుని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ రాష్ట్ర, మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధసంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొ న్నారు.